www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# తెలంగాణ దిక్సూచి

మంగళవారం | 04 | నవంబర్ | 2025 | పేజీలు: 08









# కంకర కుప్పలే కాలయముడై...

## ప్రాణాలను మింగిన కంకర కుప్పలు

### 21 మందిని కబళించిన మృత్యువు

### మిన్నంటిన రోదనలు

### ఆర్తనాదాలు, హాహాకారాలు



**వికారాబాద్, అక్షిత ప్రతినిధి :** కంకర ధూళితో ఊపిరాడక మృత్యువు కబళించిం ది. కంకర కుప్పలు మీద పడి ఊపిరాడని పరిస్థితి. తేరుకొనేలోపే ప్రాణాలను బలిగొంది. ప్రమాద స్థలిలో రోదనలు మిన్నంటాయి. ఆర్త నాదాలు, హాహాకారాలతో హృదయాలను పిండేశా యి. లారీ ఆర్టీసీ ఢీకొట్టిన ఘటనలో 21 మంది ప్రాణాలు కోల్పోయారు. హైదరాబాద్– బీజాపూర్ ..మిగతా 2లో

## ఆద్యంతం లక్ష్మి నరసింహం..! అణువణువున మత్స్య గిరీశుని రూపం..!!

### వైభవోపేతంగా స్వామి వారి కళ్యాణం

### పట్టు వస్త్రాలు, తలంబ్రాలు పుష్పార్చన

### హాజరైన భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

**వలిగొండ /అక్షిత న్యూస్:** వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురంలో వెలిసిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో కీలక ఘట్టమైన కళ్యాణ మహోత్సవం సన్నాయిమేళతాళాల నడుమ భక్తజన సందోహం మధ్య అంగరంగ వైభవంగా సోమవారం రోజున జరిగింది. ముందుగా కళ్యాణ మండపంలో ఆలయ ..మిగతా 2లో



## రైతులకు ఇబ్బందులు తలెత్తొద్దు

### కొనుగోలు కేంద్రం ప్రారంభం

### ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**మెదక్, అక్షిత బ్యూరో:** సంగారెడ్డి జిల్లా ఇస్మాయిల్ ఖాన్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ప్రారంభించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సూచించారు. కెసిఆర్ పాలనలో రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి సకాలంలో వారికి డబ్బులు జమ చేసే విధంగా కృషి చేశారని గుర్తు చేశారు.కాంగ్రెస్ పాలనలో ..మిగతా 2లో





## రైతులకు ఇబ్బందులు తలెత్తొద్దు



**మొదటి పేజీ తరువాయి...**

రైతుల ఇబ్బందులు వర్ణాతీతం అని, కాంగ్రెస్ పాలనలో రైతులు సంతోషంగా లేరని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయరంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే మండిపడ్డారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద తగిన బరువులు, గోనె సంచులు, టార్పాలిన్లను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. రైతులకు ఎలాంటి కష్టం వచ్చిన వారికి అండగా ఉంటామని భరోసా నిచ్చారు. కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, మాజీ సీడీసీ చైర్మన్ కసాల బుచ్చిరెడ్డి, మాజీ జడ్పీటీసీ కొండల్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు చక్రపాణి ,గోనెలా రఘు, అధికారులు, రైతులు ఉన్నారు.

## అభివృద్ధి పనులను పర్యవేక్షించాలి

**ప్రత్యేక అధికారులకు ఆదేశం**

**కలెక్టర్ ఇలా త్రిపాఠి**





**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ :** మండల ప్రత్యేక అధికారులు మండలాలలో సుడిగాలి పర్యటనలు చేస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి చెప్పారు. ధాన్యం సేకరణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. సోమవారం ఆమె ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించిన అనంతరం జిల్లా అధికారులతో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారులు రెసిడెన్షియల్ పాఠశాలలు, కేజీబీవీలు, విద్యాసంస్థలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని తెలిపారు. ఇటీవల కాలంలో జిల్లాలో అక్కడక్కడ ఆడపిల్లల విషయంలో జరుగుతున్న సంఘటనలు,బాల్యవివాహాల ను దృష్టిలో ఉంచుకొని ఇకపై అలాంటివి జరగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని,ఇందుకుగాను మండలాలలో పాఠశాలలు, విద్యాసంస్థలు సందర్శించినప్పుడు వారికి అవగాహన కల్పించాలని, ఎవరైనా ఆడపిల్లల పట్ల అత్యాచారాలకు పాల్పడినట్లయితే కఠినంగా శిక్షించబడతారన్న విషయాన్ని స్పష్టంగాతెలియజేయాలన్నారు. ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సైతం మండలాధికారులు పర్యవేక్షించాలని అన్నారు నిర్మాణ పనులపై దృష్టి సారించి త్వరత గతిన నిర్మాణాలు పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశానికి రెవెన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, ఇన్చార్జి డిఆర్ఓవై. అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, ఆర్డీవోలు, జిల్లా అధికారులు హాజరయ్యారు.

# కంకర కుప్పలే కాలయముడై..



**మొదటి పేజీ తరువాయి...**

జాతీయ రహదారిపై చేవెళ్ల మండలం మీర్జాగూడ వద్ద ఈ తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదంలో ఎక్కువ సంఖ్యలో ప్రాణ నష్టం కంకర డస్ట్ వల్లే జరిగింది. లారీ బోల్తా పడడంతో బస్సులోకి కంకర వచ్చి పడడంతో దాని కింద నలిగిపోయి ధూళితో ఊపిరాడక మరణించారు.

21 మంది మృతుల్లో ఓ చిన్నారి, 10 మంది మహిళలు, 8 మంది పురుషులు ఉన్నారు. ప్రమాద స్థలం... ఆస్పత్రుల ప్రాంగణాలు బాధిత కుటుంబాల రోదనలతో హృదయ విదారకరంగా మారింది. అయితే, లారీలో కంకర 60 టన్నుల వరకు ఉందని, ఓవర్ లోడ్ కారణంగా ప్రమాదం జరిగినట్లు పోలీసులు గుర్తించారు. తాండూరు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు (టీఎస్ 34 టీవీ 6354) తాండూరు నుంచి హైదరాబాద్‌కు వెళ్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. తాండూరు నుంచి ఉదయం 4.30 గంటలకు బస్సు బయల్దేరింది. అయితే కంకర లోడుతో వికారాబాద్ వైపుగా వస్తున్న లారీ అతి వేగంతో ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సును ఢీకొట్టింది. లారీ అతివేగంతో రాగా.. ఆర్టీసీ డ్రైవర్ రోడ్డు కిందకు బస్సును దించగా.. గుంతను తప్పించబోయిన లారీ బస్సును ఢీకొట్టింది. బస్సు డ్రైవర్ సైడ్ నుంచి ఢీకొట్టడంతో ఐదు సీట్లు నుజ్జునుజ్జయ్యాయి. ప్రమాద సమయంలో బస్సులో 72 మంది ప్రయాణికులు ఉన్నారు. ప్రయాణికులతో ఆ ప్రాంతం హృదయ విదారకంగా మారింది. స్థానికులు పోలీసులకు ఫోన్లో సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలికి చేరుకుని మూడు జేసీబీల సాయంతో సహాయక చర్యలు చేపట్టి కంకరలో కూరుకుపోయిన వారిని బయటకు తీశారు. ఆర్టీసీ బస్సు డ్రైవర్ దస్తగిరి బాబా(72) తో పాటు లారీ డ్రైవర్ కూడా మరణించారు. బస్సు కండక్టర్ స్వల్ప గాయాలతో బయట పడ్డారు. సహాయక చర్యల సందర్భంగా చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్ కి జేసిబి ఎక్కడంతో ఆయన ఎడమ కాలికి గాయమైంది. మృతుల్లో పలువురు ఉద్యోగులు, విద్యార్థులు ఉన్నారు. చేవెళ్ల ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్ట్ మార్టం

నిర్వహించి మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు. క్షతగాత్రులకు స్థానిక ప్రభుత్వ, ప్రైవేటు ఆస్పత్రులకు తరలించి వైద్య సాయం అందిస్తున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రమాద స్థలాన్ని, ప్రభుత్వ ఆస్పత్రులను సందర్శించి బాధిత కుటుంబాలను పరామర్శించారు. ప్రమాద ఘటనపై విచారణకు ఆదేశించినట్లు చెప్పారు. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి తదితరులు ప్రమాద స్థలాన్ని సందర్శించి బాధిత కుటుంబాలను ఓదార్చారు. అయితే రోడ్డు విస్తరణ పనులను పూర్తి చేస్తే ప్రమాదాలు జరిగేవి కావని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ కాలే యాదయ్యను అడ్డుకున్నారు. బస్సు ప్రమాదంపై ప్రధాని మోదీ, సీఎం రేవంత్ రెడ్డితో పాటు పలువురు మంత్రులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

సహాయక చర్యలు చేపట్టాలంటూ సీఎం రామకృష్ణారావు. డీజీపీ శివధర్ రెడ్డికి సీఎం ఆదేశాలు జారీ చేశారు. ప్రమాద ఘటనపై సెక్రటేరియట్ కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసింది. మృతులు, క్షతగాత్రులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేర్వేరుగా పరిహారాన్ని ప్రకటించాయి. మృతులకు రూ.2 లక్షలు, క్షతగాత్రులకు రూ.50 వేల చొప్పున పరిహారం ఇవ్వనున్నట్లు కేంద్రం ప్రకటించగా.. మృతులకు రూ.5 లక్షలు, క్షతగాత్రులకు రూ.2 లక్షల చొప్పున పరిహారం ఇవ్వనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటించారు. ఈ దుర్ఘటనలో దురదృష్టవశాత్తు ముగ్గురు అక్కాచెల్లెళ్లు ఒకేసారి దుర్మరణం పాలయ్యారు. తాండూరు పట్టణంలో గాంధీనగర్ కు చెందిన ఎల్లయ్య గౌడ్ కుమార్తెలు నందిని (డిగ్రీ ఫస్ట్ ఇయర్), సాయిప్రియ (డిగ్రీ థర్డ్ ఇయర్), తనూష ప్రాణాలు కోల్పోవడం ప్రతి ఒక్కరిని కంటతడి పెట్టిస్తోంది. వారి మృతదేహాలను చూసిన తల్లిదండ్రులు గుండెలు బాదుకుంటూ బోరున విలపిస్తున్నారు. ఈ ఘోర రోడ్డు ప్రమాదంలో 13 మంది తాండూరు వాసులు ఉన్నారు. ఈడిగ సాయి ప్రియ, తనుషా, నందిని, వెండీ సాలేనా, ఆమె కూతురు, నాగమణి, శ్రీను, షేక్ జావీద్ హుస్సేన్, తబస్సుమ్ జహాన్, ఇస్లామ్, అఖిత ఉన్నారు. సోమయ్య, అస్మా కృష్ణ బాగ్, ప్రవీణ్, స్వప్న ఆస్పతిలో చికిత్స పొందుతున్నారు.

## ఆద్యంతం లక్ష్మి నరసింహం..!

# అణువణువున మత్స్య గిరీశుని రూపం..!!



**మొదటి పేజీ తరువాయి...**

అర్చకులు స్వామి అమ్మవార్లను అధిష్టింపజేసి కళ్యాణ ఘట్టాన్ని వేద పండితులు సముద్రాల వెంకట రమణాచార్యుల మంత్రోచ్ఛరణలు వేద పారాయణాలు మంగళ వాయిద్యాలు కరతాళ ధ్వనుల మధ్య ముల్లోకాది దేవతలు చూస్తుండగా నరసింహస్వామి వారు అమ్మవారి మెడలో మాంగళ్యధారణ చేశారు.స్వామి వారి కళ్యాణానికి చైర్మన్ కొమ్మారెడ్డి నరేష్ రెడ్డి ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలను సమర్పించారు. స్వామివారు అమ్మవారి మెడలో మంగళ సూత్రధారణ గావించారని స్వామివారి కరుణాకటాక్షములు అమ్మవారితో పాటు సంస్త లోకాలు సంతరిస్తాయని అర్చకులు వివరించారు. స్వామి అమ్మవార్ల కళ్యాణ ఘట్టాన్ని తిలకించిన భక్తులు జన్మ ధన్యమైందని భావిస్తూ ఆనంద పరవశులైనారు. కళ్యాణానికి విచ్చేసిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎంపీ నిధులతో 10 లక్షల రూపాయల తో ఘాటు రోడ్డుకు ఇరువైపులా రేలింగ్ ను మంజూరు చేశారు.

**కళ్యాణానికి విచ్చేసినభక్తులకి అన్నదానం**

అదేవిధంగా అన్నదానానికి చిన్న కొండూరు వాస్తవ్యులు నరసింహారెడ్డి, జైపాల్ రెడ్డి లు కళ్యాణానికి విచ్చేసిన భక్తులందరికీ అన్నదాన వితరణ జరిపించారు. అనంతరం భక్తులు స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించి ముగ్ధులయ్యారు.

**భక్తులను అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు**

ద్రోణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డాన్స్ అకాడమీ హైదరాబాద్ వారిచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి, తహసిల్దార్ దశరథ, ధర్మకర్తలు కరుణాకర్, వెంకటేష్, ప్రభాకర్, రవికుమార్, జగన్మోహన్, ఊషయ్య ఈతాపరాములు కేతమ్మ వెంకటేశం బాలేశ్వర్ కందుల శ్రీను, కాంగ్రెస్ నాయకులు సూతి రమేష్, వాకిటి అనంతరెడ్డి, భీమా నాయక్,పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య, బొల్ల శ్రీను,కాసుల వెంకన్న,సహదేవ్, ఉలిపే మల్లేశం, పులిపలుపుల రాములు, మైసొల్ల ప్రవీణ్, ఆలయ సిబ్బంది,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎర్రగడ్డ డివిజన్‌లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

# పాదయాత్ర ఓటర్ల అనూహ్య స్పందన..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** ఎర్రగడ్డ డివిజన్ పరిధిలోని రాజీవ్ నగర్, జయంతి నగర్, కళ్యాణ్ నగర్ ప్రాంతాలలో బిజెపి జూబ్లీహిల్స్ అసెంబ్లీ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి తరుపున ప్రచారంలో భాగంగా సోమ వారం రోజున కేంద్రమంత్రివర్యులు జి. కిషన్ రెడ్డి మహా పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయా త్రలో ఆయన ప్రజలతో నేరుగా సంభాషిస్తూ, ప్రాంతీయ సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి బీజేపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. పాదయాత్ర సందర్భంగా ప్రజలు భారీగా పాల్గొని హర్షధ్వానాలు చేశారు. మహిళలు, యువత, వృద్ధులు అందరూ జై శ్రీ రామ్ నినాదాలతో వాతావరణాన్ని ఉత్సాహ భరితంగా మార్చారు. ప్రాంతమంతా బీజేపీ జెండాలు, బ్యానర్లు, నినాదాలతో నిండిపోయింది. ప్రజల్లో బీజేపీ పట్ల విశ్వాసం మరింత పెరిగిందని, అభివృద్ధి కోసం బీజేపీనే తమ ఆశాదీపంగా ప్రజలు భావిస్తున్నారని స్థానిక కార్యకర్తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేకల సారంగ పాని , యర్రబల్లి ప్రదీప్ రావు , కనకట్ల హరి , సాయిదత్ వారి టీమ్ సభ్యులు, గూడూరు శ్రీధర్ రెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ శ్రీనివాస్ రెడ్డి , మహిళా మోర్చా అధ్యక్షురాలు సునీత, రాజీవ్ నగర్ శక్తి కేంద్ర ఇన్‌చార్జ్ నర్సింహారావు , శక్తి కేంద్ర కోఆర్డినేటర్ నీలం శ్రీనివాసు రాజు , రాజేష్ వారి టీమ్ సభ్యులు, 85 నుండి 90 బూత్ అధ్యక్షులు రాజు, జ్యోతి, రీనా, వంశీ, భానుప్రసాద్ , అలాగే బూత్ కమిటీ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు. రాజు మాట్లాడుతూ ఈరోజు జరిగిన పాదయాత్రలో ప్రజల నుండి వచ్చిన అపారమైన స్పందనతో బీజేపీ అభ్యర్థి విజయం ఖాయమని నమ్మకం కలిగిందని, ఉత్సాహంగా పాల్గొన్న కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు అని పేర్కొన్నారు. ఈ పాదయాత్రలో మియాపూర్ టీమ్ నుండి సీనియర్ పార్టీ నాయకులు నల్లూరి పట్టాభిరామ్ , పొలిటికల్ అనలిస్ట్ కన్నికంటి ప్రభాకర్ , మియా పూర్ మీడియా కన్వీనర్ నరేష్ , మాధవి , చౌదరి , సందీప్ , కృష్ణ , రమేష్ పాల్గొ న్నారు. అలాగే రాజు టీమ్ సభ్యులు జ్యోతి , అంజలి , దివ్య , రీనా, వంశీ , భానుప్రసాద్ బూత్ స్థాయిలో చురుకైన పాత్ర పోషించి పాదయాత్రను ఇంటి ఇంటికి బిజెపి ప్రచార కార్యక్రమంను విజయవంతం చేశారు.

# గణితంలో మొహమ్మద్ ఇమామ్ పాషాకు పీహెచ్ డీ



**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.** హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్,గణిత శాస్త్ర విభాగం పరి శోధక విద్యార్థి మొహమ్మద్ ఇమామ్ పాషా డాక్టరేట్ కు అర్హత సాధించారు. వివిధ రకాల మెట్రిక్ స్థలాలలో స్థిర,జతచేయబడిన స్థిర బిందువుల ద్వారా వినియోగంపై అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. సంక్లిష్ట గణిత సమస్యలను పరిష్కరిం చడంలో స్థిర-బిందువు సిద్ధాంతం,దాని వినియోగ ంపై విలువైన అంతర్దృష్టులను అందిస్తుంది.

ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ గణిత శాస్త్ర విభాగం మాజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.రామకోటేశ్వరరావు సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ ఇమామ్ పాషా సమగ్ర సమీకరణాలు,భిన్న అవకలన సమీకర ణాలు,మాతృక సమీకరణాల వ్యవస్థలు, హెూమో టోపీ సమస్యలను విస్తరించి ఉన్న అనువర్తనాలతో స్థిర,జతచేయబడిన స్థిర పాయింట్ పరిష్కారాలను నిర్ణయించడానికి వినూత్న పద్ధతులను అన్వేషించి నట్టు తెలిపారు. ఈ అధ్యయనం వివరణాత్మక ఉదాహరణల ద్వారా ఒక నూతన విధా నాన్ని అందిస్తుం దని,దాని ప్రభావం, వాస్తవిక ప్రపంచ ఔచిత్యాన్ని ప్రదర్శిస్తుంద న్నారు. గణిత విశ్లేషణ, కంప్యూటర్ సైన్స్, అనువర్తిత గణితం వంటి రంగాలలో స్థిర బిందువు సిద్ధాంతం చాలా విస్తృతమైన ప్రభావాలను కలిగి ఉందని, డాక్టర్ ఇమామ్ పాషా యొక్క అధ్యయనం దాని అవగాహన, ప్రయోజనానికి గణనీయమైన విస్తృతిని జోడిస్తోందని వివరిం చారు. ఈ సిద్ధాంత వ్యాసం పీహెచ్ .డీ.పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరా బాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు,గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా,పలు విభాగాల అధిపతులు, అధ్యాప కులు, సిబ్బంది తదితరులు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఎంజాయ్ పేరుతో గంజాయి తాగొద్దు

**సాంస్కృతిక సారథి జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్**



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:** సూర్యాపేట జిల్లా కలెక్టర్ సమాచార పౌర సంబంధాల శాఖ అధికారుల ఆదేశాల మేరకు మద్దిరాల మండలం గుమ్మడేల్లి గ్రామపంచాయతీ లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కళాజాత సమావేశంలో తెలంగాణ సాంస్కృతిక సారథి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్ మాట్లాడుతూ యువత గంజాయి డ్రగ్స్ మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్నారు. తల్లిదండ్రులకు భారం కావద్దు బ్రతుకు గమ్యం వైపు ఉండాలని మాట్లాడినారు. అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత పాన్ మసాలా గుట్కా మద్యపాన నిషేధం తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాల పైన ప్రజలకు కళారూపాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెల రాము, టీం లీడర్ పల్లెల లక్ష్మణ్, కళాబృందం సభ్యులు గంటా బిక్షపతి, గద్దం ఉదయ్, మాగి శంకర్, పాక ఉపేందర్, మద్దిరాల మంజుల, సిరిపంగి రాధ, కుందమల్ల నాగలక్ష్మి, ములకలపల్లి మల్లమ్మ, గ్రామ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మార్కండేయుని కృప సమస్త శ్రేయస్సు ప్రసాదించాలి

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :** మహబూబ్‌నగర్ నగరంలోని పద్మావతి కాలనీ అయ్యప్ప కొండపై కొలువైన శివ మార్కండేయ స్వామి దేవాలయంలో ఆరవ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ వేడుకలకు మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వేదమంత్రాల మధ్య ఎమ్మెల్యేకి వేద ఆశీర్వాదం అందించడంతో పాటు తీర్థప్రసాదాలు ఇచ్చారు. అనంతరం మాట్లాడుతూ శివ మార్కండేయ స్వామి ఆశీస్సులు మహబూబ్ నగర్ ప్రజలందరి పైన ఎల్లప్పుడూ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. దేవాలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక శాంతి, ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ఇక్కడికి వచ్చిన ప్రతిఒక్కరికీ స్వామివారి అనుగ్రహం కలగాలి అని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్ద విజయ్ కుమార్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ తిరుమల వెంకటేష్, దేవాలయ కమిటీ సభ్యులు పల్లాటి బాలరాజ్, దాసు వెంకటేష్,వెంకటేష్ , సుకుమార్, పద్మనాభుడు, బిజ్జా శంకర్, పల్లాటి బుచ్చన్న, బి.నాగరాజు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదలకు జాప్యం తగదు





**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:** పెండింగ్‌లో ఉన్న రూ.8300 కోట్ల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని , స్కాలర్షిప్ల రాక విద్యార్థులు, ప్రైవేటు యాజమా న్యాలు, లెక్చరర్ ల భవిష్యత్తు అంధకారంలో ఉన్నాయని, మండలంలోని ప్రగతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎర్ర నాగయ్య అన్నారు. సోమవారం కళాశాల మూసివేసి అధ్యాపకులతో నిరసన వ్యక్తం చేస్తూ బంద్ పాటించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత పాలకుల నుండి ఇప్పటివరకు ప్రభుత్వం స్కాలర్షిప్లు విడుదల చేయకుండా కాలయాపన చేస్తూ ప్రభుత్వం విద్య వ్యవస్థను నిర్లక్ష్యం చేసిందనీ,నూతన ప్రభుత్వం ప్రారంభమై రెండు సంవత్సరాలు గడుస్తున్న విద్యారంగంలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరించడం లేదని అన్నారు. స్కాలర్షిప్లు రాక పై చదువులకు వెళ్లలేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, ప్రభుత్వాలు మారిన విద్యార్థుల భవిష్యత్తు మారడం లేదని ప్రైవేట్ యాజమాన్యాలు కళాశాల అద్దెలు, అధ్యాపకుల జీతాలను ఇవ్వలేక నానా అవస్థలు పడుతున్నారని ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే బకాయిపడ్డ ఫీజులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 1200 కోట్లు రెండు దఫాలుగా విడుదల చేస్తామని చెప్పి కేవలం 300 కోట్లతో సరిపెట్టి మిగతా ఫీజుల విడుదలకు కాలయాపన చేస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే బకాయి పడ్డ ఫీజులను విడుదల చేయాలని లేని పక్షంలో విద్యార్థుల భవిష్యత్తు కోసం మరో ఉద్యమం ప్రారంభమవుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రగతి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ కొమురయ్య, డైరెక్టర్స్ నర్సయ్య, నరోత్తం రెడ్డి అధ్యాపకులు పాల్గొన్నారు.

## బండ్లగూడ జాగిర్ ఏడో వార్డులో సిసి రోడ్డు పనులు ప్రారంభం.



**రాజేంద్రనగర్ అక్షిత ప్రతినిధి :** రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఏడో వార్డులో పద్మ శ్రీ హిల్స్ లో 35 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్ పనుల పర్యవేక్షించడం జరిగింది మాజీ కార్పొరేటర్ క్యాతం పద్మావతి పాపయ్య యాదవ్. ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఏడవ వార్డులో ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలు పరిష్కరించడమే తన ధ్యేయంగా పనిచేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డీఈ యాదయ్య,ఇన్స్పెక్టర్ వినయ్, కాలనీ ప్రెసిడెంట్,కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

## ఐఎన్టీయూసీ అధినాయకత్వానికి కృతజ్ఞతలు...

**సత్తుపల్లి బ్రాంచ్ సెక్రటరీ క్రాంతి కుమార్**



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** సింగరేణి సత్తుపల్లి ఉద్యోగులు ఎదురుచూస్తున్నటువంటి సత్తుపల్లి ఏరియా ఏర్పాటు జి.ఎం నియామకానికి సహకరించినందుకు కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు సత్తుపల్లి ఐఎన్టీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ తీగల క్రాంతి కుమార్ మరియు ఐఎన్టియుసి నాయకులు. ఈ సందర్భంగా బ్రాంచ్ కార్యదర్శి తీగల క్రాంతికుమార్ మాట్లాడుతూ సింగరేణి సంస్థ సత్తుపల్లిలో 2005 లో బొగ్గు ఉత్పత్తి ప్రారంభించారని తెలియజేస్తూ సింగరేణిలోనే అత్యధికంగా సత్తుపల్లి నుండి బొగ్గు ఉత్పత్తి మరియు రవాణా చేస్తున్న ఉద్యోగుల సంక్షేమం కోసం సింగరేణి సంస్థ సత్తుపల్లి ఏరియా ఏర్పాటు , జి.ఎం నియామకానికి ఉత్తర్వులు జారీచేసిన సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాంకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా సత్తుపల్లి ఏరియా ఏర్పాటుకు సహకరించిన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , తుమ్మల నాగేశ్వరరావు , స్థానిక శాసన సభ్యులు మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయ్ కుమార్, ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ , సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ , రీజినల్ సెక్రటరీ ఆల్బర్ట్ లకు కృతజ్ఞతలు తెలిపిన సత్తుపల్లి ఐఎన్టియుసి నాయకులు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి బ్రాంచ్ నాయకులు నాగ ప్రకాష్ , మల్లారపు కొమరయ్య , రామారావు ఫిట్ సెక్రటరీ జే.వి.ఆర్ ఓసి , బాలాజీ ఫిట్ సెక్రటరీ కిష్టారం ఓసీ, నాగేశ్వరరావు ఫిట్ సెక్రటరీ జే.వి.ఆర్ సి.హెచ్.పి , నాయకులు కోటి , ఐ వి రెడ్డి , మురళి , రాము , వెంకటస్వామి , సతీష్ , శ్రీకాంత్ , రాంబాబు , రాజేందర్ , గోపి , శ్రీధర్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# కబళించిన మృత్యువు
# ముగ్గురు విద్యార్థినిలు మృతి


**కోటి ఉమెన్స్ కాలేజీలో విషాద ఛాయలు**


**పరీక్షల కోసం వస్తుండగా కబళించిన మృత్యువు**

**ఏలయ్య గౌడ్ కుటుంబంలో తీవ్ర విషాదం**











**సుల్తాన్ బజార్, అక్షిత ప్రతినిధి :** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సమీపంలో సోమవారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు విద్యార్థినులు అసువులు బాసారు. హైదరాబాద్‌లోని కోటి ఉమెన్స్ కళాశాలలో చదువుతున్న ఈ ముగ్గురు విద్యార్థినులు, తాండూరు నుండి ఇంటిగ్రేటెడ్ పరీక్షలకు హాజరయ్యేందుకు వస్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే... సోమవారం ఉదయం తాండూరు నుండి హైదరాబాద్ వస్తున్న ఆర్టీసీ బస్సును, చేవెళ్ల మండలం మీర్జాపూర్ వద్ద ఎదురుగా వస్తున్న ఓ టిప్పర్ లారీ బలంగా ఢీకొట్టింది. ఈ భీకర ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న పలువురు అక్కడికక్కడే మృతి చెందగా, చాలా మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ప్రమాదంలో మరణించిన వారిలో కోటి ఉమెన్స్ కళాశాలకు చెందిన ముగ్గురు ఫైనల్ ఇయర్ విద్యార్థినులు ఉన్నట్లు గుర్తించారు. సాయి ప్రియ (ఎంఎస్ డిఎస్ ఫైనల్ ఇయర్), నందిని (ఎంపిసిఎస్ ఫైనల్ ఇయర్), ముస్కాన్ (బి.కామ్ హానర్స్ ఫైనల్ ఇయర్) గా గుర్తించారు. వీరిలో సాయి ప్రియ, నందిని ఇద్దరూ అక్కాచెల్లెళ్లు కావడం, వీరి తండ్రి ఏలయ్య గౌడ్ కావడం గమనార్హం.పరీక్షలు రాసి, ఉన్నత భవిష్యత్తుకు బాటలు వేసుకోవాల్సిన విద్యార్థినులు ఇలా అర్ధాంతరంగా మృత్యువాత పడటంతో వారి స్వగ్రామమైన తాండూరులోనూ, కోటి మహిళా కళాశాలలోనూ తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు కుమార్తెలను కోల్పోయిన ఏలయ్య గౌడ్ కుటుంబాన్ని ఓదార్చడం ఎవరి తరమూ కావడం లేదు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పూలే విగ్రహ స్థలం కబ్జా ప్రయత్నం

**గత రెండు పర్యాయాలు విగ్రహ**

**కూల్చివేతలు కబ్జా కోసమేనా అనే సందేహం**




**వరంగల్, అక్షిత బ్యూరో:** ఉర్సు దర్గా ప్రాంతంలో జ్యోతిబా పూలే దంపతుల కాంస్య విగ్రహాల నిర్మాణం జరగాల్సిన స్థలం వివాదాస్పదంగా మారింది. ఈ విగ్రహ నిర్మాణం కోసం సిమెంట్ బ్రిక్స్, అవసరమైన సామాగ్రి ఇప్పటికే సిద్ధంగా ఉండగా, రాత్రికి రాత్రే ఆ స్థలంలో "ఓ వర్గానికి" చెందిన వ్యక్తి డబ్బా కొట్టు ఏర్పాటు చేయడం సంచలనంగా మారింది.గతంలో ఇక్కడ ఉన్న విగ్రహం కూలగొట్టిన దుండగుడు. అదే స్థానంలో కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడానికి మాజీ ఎమ్మెల్యే ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే.. అయితే విగ్రహ నిర్మాణ ప్రణాళికకు ఈ చర్య పెద్ద ఆటంకం కలిగించే అవకాశముంది.ఈ ఘటనపై స్థానిక బీసీ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, "సామాజిక వాద పితామహుడు జ్యోతిబా పూలే జ్ఞాపకార్థంగా ఏర్పాటు చేయాలనుకుంటున్న స్థలాన్ని కబ్జా చేయడం సిగ్గుచేటు చర్య"గా పేర్కొన్నారు.విగ్రహ నిర్మాణాన్ని అడ్డుకునే ప్రయత్నాలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు.ఇక మున్సిపల్ అధికారులు, స్థానిక మిల్స్ కాలనీ పోలీసులు ఈ ఘటనను సీరియస్‌గా తీసుకుని విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.స్థలం కబ్జా ప్రయత్నం మధ్య పూలే విగ్రహ నిర్మాణం కొనసాగుతుందా లేదా అనే ప్రశ్న ఇప్పుడు స్థానికంగా చర్చనీ యాంశంగా మారింది. మహాత్మ జ్యోతిబాపూలే దంపతుల విగ్రహాలను ధ్వంసం చేస్తున్న వారు ఎవరో ఎందుకు చేస్తున్నారో అనుమానాలకు తావిస్తోంది. గతంలో కూల్చడం ఇది మూడవసారి రావడం ఈసారి శాశ్వత విగ్రహ ఏర్పాట్లు చేస్తుండగా దీనిని అడ్డుకునే ప్రయత్నాలు చేస్తుండడం వెనక ఇలాంటి శక్తులు పనిచేస్తున్నాయని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ దిశగా పోలీసులు విచారణ చేయనున్నట్లుగా తెలుస్తుంది.




## పోస్టల్ బ్యాంక్ తోప్రభుత్వ డిగ్రీ కళాశాల అవగాహన ఒప్పందం

**విజయగిరి బిక్షపతి, హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్**



**హుస్నాబాద్ అక్షిత ప్రతినిధి** ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుస్నాబాద్ కామర్స్ విభాగము మరియు ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంకింగ్ లు సంయుక్తంగా ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఈ ఒప్పందంలో భాగంగా ఆసక్తిగల విద్యార్థులలో ఎంపిక చేసి వారికి ఇంటర్నషిప్ శిక్షణ ఇస్తారు. విద్యార్థులకు బ్యాంకింగ్ కార్యకలాపాలపై క్షేత్ర స్థాయిలో పూర్తి అవగాహనను కలగజేస్తారని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ అవగాహన ఒప్పందం విద్యార్థులకు బ్యాంకింగ్ సెక్టార్ లో ఉద్యోగ అవకాశాలను మెరుగుపరుస్తుందని తెలియజేశారు. ఆసక్తిగల విద్యార్థులు కామర్స్ విభాగాధిపతి డాక్టర్ వి చంద్రమౌళి మరియు లెక్చరర్ రమేష్ వద్ద పేర్లు నమోదు చేసుకోగలరని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పోస్టల్ బ్యాంక్ మేనేజర్ కె మధుమోహన్ ముఖ్య అతిథిగా హాజరై విజిలెన్స్ అవేర్నెస్ క్యాంపెయిన్ లో భాగంగా పోస్టల్ బ్యాంకింగ్ కార్యకలాపాలు మరియు సైబర్ ఫ్రాడ్స్ గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ బ్యాంకింగ్ మేనేజర్ రేవతి, స్థానిక పోస్ట్ ఆఫీస్ పోస్ట్మాస్టర్ అంజయ్య కళాశాల అధ్యాపక సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



# అంతరాష్ట్ర గంజాయి సరఫరా ముఠా అరెస్ట్

## జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్




**నారాయణపేట, అక్షిత ప్రతినిధి :** నారాయణ ఎట జిల్లా పోలీస్ ప్రత్యేక చర్యలో భాగంగా, గంజాయి సరఫరా చేస్తున్న అంతర్ రాష్ట్ర ముఠాను అరెస్టు చేసి,12.4 కిలోల గంజాయి,రూ.10,000 నగదు,10 మొబైల్ ఫోన్లు,2 మోటార్‌సైకిళ్లు స్వాధీనం చేసుకుని 10 మంది నిందితులను రిమాండ్ కు తరలించడం జరిగిందని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీ ఎస్ పత్రిక సమావేశంలో నిందితుల వివరాలు వెల్లడించారు.

కృష్ణ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం మధ్యాహ్నం 3:00 గంటల సమయంలో కృష్ణ మండలంలోని కున్సి గ్రామ శివారులో ఎస్ఐ ఎస్ ఎం నవీద్,కృష్ణ పోలీసులు వాహనల తనిఖీల చేస్తుండగా ఈ తనిఖీల్లో రెండు బైకులపై ఐదుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని అదుపులోకి తీసుకొని క్షుణ్ణంగా పరిశీలించగా,వారి వద్ద సంచిలో గంజాయిని అక్రమంగా నారాయణపేట జిల్లాకు రవాణా చేస్తున్నట్లు తెలిసిందని అట్టి వారిని విచారంగా కొంత సమాచారం మేరకు వెంటనే పోలీసు బృందం కృష్ణ రైల్వే స్టేషన్ వద్ద మరో ఐదుగురు వ్యక్తులను గుర్తించి అరెస్టు చేయడం జరిగిందని అట్టి విచారణలో నిందితులు మహారాష్ట్ర రాష్ట్రంలోని సోలాపూర్, కర్ణాటక రాష్ట్రంలోని యాదగిర్ జిల్లాల నుండి గంజాయిని రవాణా చేసి తెలంగాణ రాష్ట్రంలో చిన్న ప్యాకెట్లలో విక్రయిస్తున్నట్లు అంగీకరించారు.తదుపరి విచారణలో, నిందితులంతా గత రెండు సంవత్సరాలుగా అంతర్ రాష్ట్ర ముఠాగా ఏర్పడి గంజాయి అక్రమ రవాణా చేస్తున్నట్లు తేలిందనీ నిందితుల్లో ఒకరైన సుఫియాన్ షాకు నారాయణపేటలో గతంలో నమోదైన కేసులో ప్రమేయం ఉన్నట్లు తెలిసిందని అట్టి నిందితులను విచారించగా వారి వద్ద నుండి

12.4 కిలోల గంజాయి, 2 మోటార్‌సైకిళు ,,10,000 వేల రూపాయల నగదు,10 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకోవడం జరిగిందని


అట్టి నిందితులందరినీ న్యాయస్థానం ముందు హాజరుచేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. నిందితుల వివరాలీలా ఉన్నాయి .1.సయ్యద్ అజార్ అలీ నారాయణ పేట, 2.మొహమ్మద్ సుఫియాన్ షా నారా యణ పేట,3.కనిగిరి విశాల్ నారాయణపేట,4. ఉమేష్ యాదగిర్, కర్ణాటక, 5.సోనియా, యాదగిరి, కర్ణాటక,6.లల్లన్ యాదగిర్, కర్ణాటక,7సమీర్ సయ్యద్ యాదగిర్,కర్ణాటక, 8.తుకారాం సోలాపూర్, మహారాష్ట్ర,9.సమీర్ సోలాపూర్, మహారాష్ట్ర,10.అక్షయ్ సోలాపూర్, మహారాష్ట్ర. “గంజాయి స్మగ్లింగ్,రవాణా, విక్రయం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలలో ఎవరైనా పాల్గొన్న అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాంమని ఎస్పీ హెచ్చరించారు.

తెలంగాణ ప్రభుత్వం గంజాయి, డ్రగ్స్ పై జీరో టాలరేన్స్ విధానాన్ని అమలు చేస్తుందని గంజాయి సాగు, రవాణా,విక్రయంవంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలలో పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.యువత భవిష్యత్తు చెడగొట్టే మాదకద్రవ్యాల నుండి సమాజాన్ని రక్షించడం పోలీసుల ప్రధాన బాధ్యతని ప్రజలు కూడా ఇలాంటి చర్యలను గమనిస్తే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1908 లేదా డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని ఎస్పీ తెలిపారు.ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న అధికారులు డీఎస్పీ నల్లపు లింగయ్య పర్యవేక్షణలో మక్తల్ సిఐ రామ్ లాల్,

కృష్ణ ఎస్ ఐ ఎస్. ఎం నవీద్,టాస్క్ ఫోర్స్ ఎస్ ఐ పురుషోత్తం,టాస్క్ ఫోర్స్ పోలీసులు హెచ్ సి గోప్య నాయక్,టి.రాఘవేంద్ర గౌడ్, ఎం. రామస్వామి,ఎన్.అశోక్ కుమార్, శ్రీకాంత్ లను ఎస్పీ అభినందించి త్వరలో రివార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

# డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

## అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్



**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** వనపర్తి జిల్లాను మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా సంబంధిత శాఖల అధికారులు పని చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లాస్థాయిహనార్కోటిక్ కమిటీ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జిల్లాలో ఇప్పటి వరకు ఉన్న గంజాయి రవాణా, గంజాయి సాగు కేసులు, మాదక ద్రవ్యాలు వాడుతున్న వారి కేసులపై ఆరా తీయగా డిఎస్పీ వెంకటేశ్వర్లు వివరాలు తెలిపారు. 2025 సంవత్సరంలో ఇప్పటివరకు ఎనిమిది కేసులు నమోదైనట్లు తెలిపారు. స్పందించిన అదనపు కలెక్టర్ జిల్లాలో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాలు ఉత్పత్తి చేయడం కానీ వినియోగించడం కానీ జరుగకుండా కట్టుదిట్టమైన నిఘా ఎట్టాలని సూచించారు. గంజాయి సాగుపై వ్యవసాయ విస్తర్ణాధికారుల ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సాగును గుర్తించాల్సిన బాధ్యత ఏఈఒలపై ఉందన్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో యాంటి డ్రగ్ కమిటీలు ఏర్పాటు చేసి విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల వచ్చే అనర్థాలపై



అవగాహన కల్పించాలన్నారు. మాదక ద్రవ్యాలు వినియోగించే వారిపై, సరఫరా చేసే వారిపై, గంజాయి పండించే వారిపై స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇటీవల శిక్షణ పొందిన పోలీస్ శునకాల ద్వారా మాదక ద్రవ్యాలను గుర్తించేందుకు అనుమానం ఉన్న ప్రతి చోట తనిఖీలు చేయాలన్నారు. అదేవిధంగా జిల్లాలోని కల్లు దుకాణాలపై నిఘా ఉంచాలని, మైనర్లకు చిన్న పిల్లలకు కల్లు ఇవ్వకుండా దుకాణదారులకు సూచన చేయాలన్నారు. కల్లులో అల్ప్రాజోలం అనే మత్తు పదార్థం వినియోగాన్ని కట్టడి చేయాలన్నారు. సంబంధిత శాఖలన్నీ సమన్వయంతో కలిసికట్టుగా పనిచేస్తే జిల్లాను మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దగలమని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డిప్యూటీ కలెక్టర్లు శ్రావ్య, రంజిత్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభాగ్యులకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి

## రూ.1.25 లక్షల విలువ గల

## ఎల్‌ఓసి అందజేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.** అభాగ్యులకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి,మెరుగైన వైద్యం అందించడంలో అండగా నిలుస్తోందని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.గుమ్మడిదల పరిధిలోని కానుకుంట గ్రామానికి చెందిన హరివర్ధన్ రెడ్డి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు.మెరుగైన వైద్య చికిత్స కోసం స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా ఎల్ ఓ సి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ.1.25 లక్షల విలువ గల ఎల్‌ఓసిని ఎమ్మెల్యే సోమవారం పటాన్‌చెరులోని తన కార్యాలయంలో హరివర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ మాజీ ఎంపీపీలు దేవానందం ,శ్రీశైలం యాదవ్, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్,సీనియర్ నాయకుడు దశరథ్ రెడ్డి,బండి శంకర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నేలకొండపల్లి మండలంలో మొంథా తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన టీడిపి నాయకులు



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** నేలకొండపల్లి మండలంలో మొంథా తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో టీడిపి నాయకుల బృందం పర్యటించినారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ పాలేరు నియోజకవర్గ బాధ్యులు కొండబాల కరుణాకర్ మాట్లాడుతూ నష్టపోయిన ప్రతి ఏకరాకు 30 వేల రూపాయల నష్టపరిహారాన్ని ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాలేరు నియోజకవర్గంలో నేలకొండపల్లి మండలం రామ చంద్రాపురం పాలేరు నదీ ప్రవాహక ప్రాంతాల్లో ని పొలాలను ఇసుక మేటలతో నిండిన పొలాలను ఆ పార్టీ నియోజకవర్గ భాధ్యులు కొండబాల కరుణాకర్ మాజీ సింగిల్ విండో చైర్మన్ జిల్లా నాయకులు గడిపూడి వెంకటేశ్వరరావు మండల నాయకులతో కలసి దెబ్బతిన్న పొలాలను పరిశీలించారు.గత నాలుగురోజుల క్రితం భీభత్సం సృష్టించిన మొంథా తుఫానుకి దెబ్బతిన్న పత్తి వరి మిరప మొక్కజొన్న తదితర పంటలు తుఫాను కారణం తీవ్రంగా నష్టపోయారని పాలేరు నియోజక వర్గం నాలుగు మండలాలో తీవ్ర నష్టం జరిగిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నష్ట పోయిన ప్రతి ఏకరాకు నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఆరు గాలం కష్టపడి చేతికొచ్చిన పంటలు నీటి పాలు కావటంతో రైతులు తెలుగుదేశం నాయకులకు వారి సమస్యలు చెప్పుకొని కంటతడి పెట్టారు. నాయకులు వారిని సముదాయించి ప్రభుత్వం దృష్టికి మంత్రి పొంగులేటి దృష్టి కి తీసుక వెళ్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సూరపనేని రామక్రిష్ణ నాయకులు అరెకట్ల కొండలరావు నల్లమాస మల్లయ్య నల్లమోతు సత్యనారాయణ అక్కినేని నాగేశ్వరరావు వీసం శ్రీనివాస్ కోలేటి మస్తాన్ రావు రామచంద్రాపురం మాజీ సర్పంచ్ దుద్దిళ్ల గోపాలరావు గ్రామ శాఖ అధ్యక్షులు కాసాని బడేమియా మల్లెంపాటి లహరిన్ ఎర్రారవి వీరబాబు తదితరులు పాల్గొన్నారు.తదుపరి భైరవునిపల్లి లో ఆ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర నాయకులు నూక హనుమంతరావు ఇటీవల మోకాలు ఆపరేషన్ చేయించుకున్న విషయం తెలిసి వారిని పరామర్శించారు.అలాగే బోదులబండ గ్రామ నాయకులు తాటికొండ నాగేశ్వరరావు డెంగ్యూ జ్వరంతో బాధపడుతుంటే పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## నేలకొండపల్లిలో మండల స్థాయి పాఠశాల క్రీడలు ప్రారంభం



ఖమ్మం/అక్షిత బ్యూరో : నేలకొండపల్లి మండల స్థాయి పాఠశాల క్రీడలు కొత్త కొత్తూరు ఎస్ఎఫ్ఎస్ సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్ లో ఘనంగా ప్రారంభమైనాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ చలపతిరావు తహసీల్దార్ వి వెంకటేశ్వర్లు ఎంపీడీవో ఎర్రయ్య లు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. క్రీడలు మానసికంగా ఉల్లాసాన్ని ఉత్సాహాన్ని ఇస్తాయి కాబట్టి ప్రతి ఒక్కరు క్రీడలు ఆడాలని తాసిల్దార్ వెంకటేశ్వర్లు తెలిపారు. రెండు రోజులపాటు క్రీడలు జరగనున్నాయి. రెండు రోజులు జరిగే క్రీడలకు పీఎంఆర్ ట్రస్ట్ వారు పిల్లలకు భోజనం సదుపాయం కల్పించారు. ఈ క్రీడలలో 18 పాఠశాలలు పాల్గొనడం జరిగింది. మొదటి రోజు బాలికలకు కబడ్డీ వాలీబాల్ కోకో పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఎస్ స్కూల్ ప్రిన్సిపల్ బ్రదర్ మిక్కిలి చినబాబు పిఈటీ ఉజ్వల అన్నపూర్ణ రమాదేవి రామకృష్ణ గోపి ప్రశాంత్ క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతో విసిగిపోయిన తెలంగాణ ప్రజలు

**జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి.**

**జూబ్లీ హిల్స్ ప్రచారంలో దూసుకుపోతున్న గులాబీ పార్టీ.**



రంగా రెడ్డి అక్షిత ప్రతినిధి : అబద్ధాలు , ఆగడాల కాంగ్రెస్ పార్టీతో ప్రజలు విసిగిపోయారని కాంగ్రెస్ కు కర్రు కాల్చి వాతపెట్టడానికి సిద్ధంగా ఉన్నారని జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. జూబ్లీ హిల్స్ ఉపఎన్నిక ఫలితంతో కాంగ్రెస్ పతనం ప్రారంభమవుతుందని చెప్పారు. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా వెంగల్ రావు నగర్ డివిజన్ లో జరిగిన ప్రచార ర్యాలీలో ఆయన పాల్గొని ప్రసంగించారు. అంగ బలం , అర్థ బలం తప్ప కాంగ్రెస్ పార్టీకి ప్రజా బలం లేదన్నారు. హైడ్రా పేరుతో సామాన్య మధ్యతరగతి ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం కుదేలైందని మండి పడ్డారు. వ్యాపారాలు లేక ప్రజలు రోడ్డున పడుతున్నా ప్రభుత్వం ఎటువంటి దిద్దుబాటు చర్యలు చేపట్టడం లేదని విమర్శించారు. మహిళలకు నెలకు 2500 , అమ్మాయిలకు స్కూటీలు , 4000 పింఛన్లు , 6000 పింఛన్లు , నిరుద్యోగ భృతి , యేడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు తదితర హామీలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేసారని విమర్శించారు. అమలు చేసిన ఏకైక హామీ ఉచిత బస్సును కూడా ఉత్తది చేసారని , మగవాళ్లు , విద్యార్థుల నుండి డబుల్ వసూలు చేస్తున్నారని వివరించారు. మళ్లీ కేసీఆర్ ను ముఖ్యమంత్రిగా చేయాలని చూస్తున్న ప్రజలకు త్వరలోనే మంచి జరుగుతుందని అన్నారు. ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి , రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి , స్థానిక కార్పోరేటర్ దేదీప్య , జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి , మాజీ మార్కెట్ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య , మాజీ ఎంపిపి కృపేష్ , మాజీ జెడ్పీటీసీ రమేష్ గౌడ్ , దామోదర్ , బుగ్గరాములు , చీరాల , యాదయ్య గౌడ్ , సురేష్ , బహదూర్ , భాస్కర్ రెడ్డి , పరశురామ్ , రాజిరెడ్డి , యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన కలెక్టర్



వరంగల్,అక్షిత బ్యూరో: వరంగల్ రాయపర్తి మండలం కొండూరు గ్రామంలో ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సోమవారం అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు జరగాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రైతుల ధాన్యం తక్షణమే కొలిచేలా, చెల్లింపులు సమయానికి జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, నీడ సదుపాయం, బరువులు కొలిచే యంత్రాలు వంటి మౌలిక వసతులు సమృద్ధిగా ఉండేలా చూడాలని చెప్పారు. రైతులు ధాన్యం విక్రయానికి వచ్చే సమయంలో తేమ శాతం, నాణ్యతా ప్రమాణాలపై అవగాహన కల్పించాలని సూచించారు.

**కొండూరు,ఉకల్ గ్రామాల్లో నష్టం వాటిల్లిన వరి పంటలను పరిశీలించిన కలెక్టర్**

ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా రాయపర్తి మండలంలోని కొండూరు, ఉకల్ గ్రామాల్లో రైతుల వరి పంటలకు నష్టం వాటిల్లిన నేపథ్యంలో, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద క్షేత్ర స్థాయిలో పర్యటించి నష్టాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వర్షాల కారణంగాపంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆదుకొంటుందని తెలిపారు. పంట నష్టంపై నిజమైన అంచనాలు వేయడానికి వ్యవసాయ మరియు రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు .రైతులకు సాయం అందించే దిశగా పంటనష్టం వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని, అర్హులైన ప్రతి రైతుకు ప్రభుత్వం అందించే నష్టపరిహారం తప్పక అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కొండూరు దుర్గాదేవాలయం వద్ద గల కాజ్వే, ఉకల్ ఊర చెరువు కాజ్వే లను పరిశీలించారు. ప్రతి మండలంలో చెరువులలో నీటి సామర్థ్యం, నీటి ఇన్ అవుట్ ఫ్లో ఆధారంగా ప్రజల రాకపోక లకు కాజ్వే ల వద్ద అంతరాయం కలుగకుండా కాజ్ వే, బ్రిడ్జిల ఏర్పాటుకు ఇరిగేషన్, ఇంజనీరి ంగ్ అధికారులు సమన్వయం తో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఇల్లంద ఎఎంసి వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, డిఆర్డీఓ రామిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, తహసీల్దార్ శ్రీనివాస్, వ్యవసాయ అధికారి వీరభద్రం, ఇరిగేషన్ ఏఈ బాలదాసు, స్థానిక ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.



# మైనర్ డ్రైవింగ్ పై కఠిన చర్యలు

**తల్లిదండ్రులు, వాహన యజమానులు బాధ్యులు**

**సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి , సుమన్ కుమార్**



హుస్నాబాద్ అక్షిత ప్రతినిధి ప్రజా రవాణా భద్రతను దృష్టిలో ఉంచుకుని,18 సంవత్సరాల లోపు మైనర్ వ్యక్తులు వాహనాలు నడపడం చట్టపరంగా నిషిద్ధమని సిద్దిపేట ట్రాఫిక్ ఎసిపి సుమన్ కుమార్ తెలిపారుఈ సందర్భంగా సిద్దిపేట ట్రాఫిక్ ఏసిపి మాట్లాడుతూ ఇటీవల చోటుచేసుకున్న అనేక ప్రమా దాల నేపథ్యంలో మైనర్ డ్రైవింగ్ పై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. 18 ఏళ్ల కంటే తక్కువ వయసు కలిగిన వ్యక్తి మోటార్ వాహనం నడపడం "మైనర్ డ్రైవింగ్"గా పరిగణించబడుతుంది. ఇలాంటి వ్యక్తులు చట్టప్రకారం లెర్నర్ లేదా పర్మనెంట్ డ్రైవింగ్ లైసెన్స్ పొందలేరు (రూల్ 4% మోటార్ వెహికల్స్ 2019 ప్రకారం, మైనర్ డ్రైవింగ్ చేస్తే వాహన యజమాని లేదా తల్లిదండ్రి పై నమోదు చేసి, ₹25,000 వరకు జరిమానా,3 సంవత్సరాల జైలు శిక్ష వరకు,ఆ వాహనానికి 12 నెలల పాటు రిజిస్ట్రేషన్ సస్పెన్షన్,మైనర్ వయసు 18 చేరిన తర్వాత తనకు 25వ ఏట వరకు లైసెన్స్ ఇవ్వరు. అందరూ విధి గా లైసెన్స్ పొందాలి మోటర్ సైకిల్ (గేర్ లేకుండా): 16 సంవత్సరాలకు, ఇతర వాహనాలు 18 సంవత్సరాలకు పొందవచ్చని16 ఏళ్ల వారికి లెర్నర్ లైసెన్స్ ఇవ్వబడేది తల్లిదండ్రుల రాతపూర్వక అనుమతి పత్రం సమర్పించినప్పుడు మాత్రమేలెర్నర్ లైసెన్స్ తో వాహనం నడిపేటప్పుడు:

**వాహనంపై బోర్డు స్పష్టంగా ఉండాలి.**

పక్కన పూర్తి లైసెన్స్ ఉన్న వ్యక్తి ఉండాలి. సెల్ ఫోన్ వినియోగం, ర్యాష్ డ్రైవింగ్, రైడింగ్ ట్రిపుల్ లాంటివి కఠినంగా నిషేధం. తల్లిదండ్రులు తమ పిల్లలను మోటార్ వాహనాలు నడపడానికి అనుమతించరాదు. చట్టం ఉల్లంఘిస్తే తల్లిదండ్రులపై నేరపూరిత చర్యలు తప్పవు. మైనర్ డ్రైవింగ్ వల్ల జరిగే ప్రమాదాల బాధ్యత పూర్తిగా యజమానులు మరియు తల్లిదండ్రులపైనే ఉంటుందని ఆయన తెలిపారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY



# వైద్య సేవలు సక్రమంగా అందించాలి

**డాక్టర్లు 3గంటలు కూడా పనిచేయటం లేదు**

**సబ్ కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన సిపిఐ నేతలు**



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్లో సరిపోను డాక్టర్లున్న పని చేసే వారు లేరని, హాస్పిటల్ పని తీరు మెరుగు పర్చాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వర్లు కోరారు. సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయ డిఏఓ శ్రీనివాస్ శర్మ వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా హాస్పటల్ కు చుట్టుపక్క ఆరు మండలాల నుండి టౌన్ నుండి పేషెంట్లు పెద్ద సంఖ్యలో పోతున్నారన్నారు కానీ అక్కడ డాక్టర్లు నిర్లక్ష్యం చేయటం వలన ఇన్ పేషెంట్లు సరైన వైద్యమందక పేషెంట్లు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ప్రతిరోజు డాక్టర్లు 10 గంటలకు వచ్చి12 గంటలలోపే వెళ్లి పోతున్నారన్నారు. కానీ అక్కడ డాక్టర్లు నిర్లక్ష్యం చేయటం వలన ఇన్ పేషెంట్లు సరి అయిన వైద్యమందక పేషెంట్లు ఇబ్బందులకు గురవుతున్నారని వారన్నారు ప్రతిరోజు డాక్టర్లు 10 గంటల వచ్చి12 గంటలలోపే వెళ్లి పోతున్నారు. గవర్నమెంట్ హాస్పిటల్లో పనిచేసే డాక్టర్లకు ప్రైవేటు హాస్పిటల్లు ఉండటం వలన వెంటనే సమయపాలన పాటించకుండ వెళ్ళిపోతున్నారన్నారు అదేవిధంగా నర్సుల బదులు వార్డు బాయ్ లే ఇంజక్షన్లు ఇస్తున్నారు, గుల్కోజులు పెడుతున్నారని దానివలన పేషంట్లకు ఇబ్బంది అవుతుందన్నారు. ఏరియా హాస్పిటల్ లో సరైన మౌలిక వసతులు లేక పేషెంట్లు అనేక ఇబ్బందులు గురవుతున్నారన్నారు. ఒక వార్డులో ఒక బాత్రూమ్ ఒక లెట్రిన్ ఉండటం వలన ఆడవాళ్లు మగవారు ఒకే బాత్ రూమ్ ఉపయోగించడం వలన ఇన్ పేషెంట్లు చాలా ఇబ్బందులు గురవుతున్నారన్నారు. వార్డుల వారిగా చూస్తే కొన్ని ఏరియాలలో లైట్లు కొన్ని వార్డులలో ఫ్యాన్లు లేక, మంచినీటి వసతులు లేక పేషెంట్లు ఇబ్బందుల గురవుతున్నారని ఎమర్జెన్సీలో గర్భిణీ స్త్రీలు డెలివరీ కోసం పోతే వెంటనే ఆమెకు ఇబ్బంది ఉన్నదని జిల్లా హాస్పిటల్ నల్లగొండకు రాస్తాము పోవాలని చెపుతున్నారన్నారు. హాస్పిటల్ మీద పై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో పట్టించుకోవడం లేదన్నారు. వెంటనే ప్రజాప్రతినిధులు, అధికారులు ఆలోచన చేసి యుద్ధప్రాతిపదికపై డాక్టర్లు సక్రమంగా డ్యూటీ చేసే విధంగా అదేవిధంగా మౌలిక వసతులు కల్పించి ఆదుకోవాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శులు అంజనపల్లి రామలింగం, జిల్లా యాదగిరి, మండల కమిటీ సభ్యులు గోగుల యాదగిరి, మహిళా సమాఖ్య నియోజకవర్గ అధ్యక్షురాలు దాసర్ల దుర్గమ్మ, మహిళా సమాఖ్య పట్టణ కార్యదర్శి ఎస్కే షమీం, మధ్యాహ్నం భోజనం జిల్లా కార్యదర్శి బంటు రాజేశ్వరి, బోస్కో పరమేష్, విజయ, డి.వెంకన్న పాల్గొన్నారు

# పేదల పక్షాన పోరాడేది మాస్ లైన్ పార్టీ

**కామ్రేడ్ పొట్ల రామనర్సయ్య 49వ వర్ధంతి సభ**

**సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీలో ఏడుగురు చేరిక**

**కొత్తపల్లి శివకుమార్ సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి**



**తిరుమలగిరి , అక్షిత ప్రతినిధి :** కామ్రేడ్ పొట్ల రామనర్సయ్య ఆశయాలను కొనసాగిస్తూ పేదల పక్షాన పోరాడేది మాస్ లైన్ పార్టీ అని సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్ అన్నారు. కామ్రేడ్ పొట్ల రామనర్సయ్య 49వ వర్ధంతి సందర్భంగా తిరుమలగిరి పట్టణంలోని కొత్త మున్సిపాలిటి ఎదురుగా రామనర్సయ్య స్థూప నిర్మాణ స్థలంలో మాస్ లైన్ పార్టీ జెండాను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి పేర్ల నాగయ్య అధ్యక్షతన వర్ధంతి సభ నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివ కుమార్ మాట్లాడుతూ 1976 ఎమర్జెన్సీ కాలంలో నాటి ఇందిరా గాంధీ ప్రభుత్వం పొట్ల రామ నరసయ్యను చిత్రహింసలు పెట్టి ఎన్కౌంటర్ చేసి నేటికీ 49 సంవత్సరాలు అయిందని అన్నారు. ఆయన ఎర్రజెండా రూపంలో అనునిత్యం ప్రజల కోసం పోరాడుతున్నాడని అన్నారు. రామ నరసయ్య ఆశయాలను ఆలోచన విధానాలను ప్రజల్లోకి విస్తరింపజేసి పేద ప్రజలకు కూడు, గూడు, గుడ్డ కోసం, విద్యా వైద్యం ఉచితంగా అందడం కోసం, అనునిత్యం ప్రజా సమస్యలను ఎజెండాగా తీసుకొని పేద ప్రజల కోసం అలుపెరగని పోరాటాలు సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ చేస్తుందని అన్నారు. సభలో ఈటూర్,మాచిరెడ్డిపల్లి,గుండెపురి గ్రామాల నుండి ఈదుల రవి,ఎం.జానీ, తాడోజు వెంకన్న, ఏల యాదగిరి, ఏల రాజు, బండారు సుదర్శన్, బండారు నర్సయ్య లకు పార్టీ జిల్లా కార్యదర్శి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కొత్తగట్టు మల్లయ్యా, పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ డివిజన్ నాయకులు కందుకూరి కొండయ్య, జర్నలిస్ట్ వెంకన్న, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు మారసాని చంద్రకళ, సహాయ కార్యదర్శి సంతోషి మాత, కోశాధికారి జయమ్మ, ఈదుల యాదగిరి, కందుకూరి రవి, జానీ బేగం, దాసరి లక్ష్మీ,నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులు పరిష్కరించండి

**అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్**



**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా వేగంగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, డిప్యూటీ కలెక్టర్లు శ్రావ్య, రంజిత్ తో కలిసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రజావాణి సహా సీఎం ప్రజావాణి నుంచి వచ్చే ఫిర్యాదు లు, సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఈరోజు ప్రజావాణికి మొత్తం 38 ఫిర్యాదులు వచ్చాయి.ప్రజల ఫిర్యాదులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని అధికారులను సూచించారు. ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్-2025 పోస్టర్ ఆవిష్కరణ

**నవంబర్ 7న పాఠశాల స్థాయిలో పరీక్షలు: ఎంఈఓ రవికుమార్**



**నర్సంపేట అక్షిత ప్రతినిధి:** జనవిజ్ఞాన వేదిక (జేవీవీ) ఆధ్వర్యంలో విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని, సృజనాత్మకతను పెంపొందించేందుకు నిర్వహించే చెకుముకి సైన్స్ సంబురాలు 2025 గోడపత్రికలను సోమవారం నెక్కొండ మండలంలో ఆవిష్కరించారు. మండల విద్యా వనరుల కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఈఓ బి. రవికుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని పోస్టర్‌ను ఆవిష్కరించాడు. ఈ సందర్భంగా ఎంఈఓ రవికుమార్ మాట్లాడుతూ.. సమాజంలో మూఢనమ్మకాలు తొలగించి శాస్త్రీయ భావనలను పెంపొందించే లక్ష్యంతో కృషి చేస్తున్న జనవిజ్ఞాన వేదికను అభినందించాడు. గత 36 సంవత్సరాలుగా విద్యార్థుల్లో సైన్స్ పట్ల ఆసక్తిని పెంచి, వారిని శాస్త్రవేత్తలుగా ఎదగడానికి తోడ్పడుతున్న ఈ సంబురాలకు తెలంగాణ ప్రభుత్వ సమగ్ర శిక్ష విభాగం కూడా సహకరిస్తుందని తెలిపాడు.జె.వి.వి. మండల కన్వీనర్లు బూరుగుపల్లి శ్రవణ్ కుమార్, పాక శ్రీనివాస్ మాట్లాడుతూ.. 8, 9, 10వ తరగతులు చదువుతున్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు అందరూ ఈ పోటీల్లో పాల్గొనాలని కోరారు. పాఠశాల స్థాయిలో నవంబర్ 7న, మండల స్థాయిలో నవంబర్ 21న, జిల్లా స్థాయిలో నవంబర్ 28న, రాష్ట్ర స్థాయిలో డిసెంబర్ 12, 13, 14 తేదీలలో పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థులు శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంచుకోవడానికి చెకుముకి పత్రికను చదవాలని నిర్వాహకులు కోరారు. పోటీల గురించి సందేహాలు ఉన్నవారు పాక శ్రీనివాస్ (949182 0895)ను సంప్రదించవచ్చు. ఈ కార్యక్రమంలో ఎంఐఎస్ కోఆర్డినేటర్ కార్తీక్, సిఆర్‌పిలు రమేష్, శ్రీనివాసచారి, కంప్యూటర్ ఆపరేటర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్లో పెండింగ్ కేసులు పరిష్కరించుకోవాలి

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి రజని**



**వనపర్తి, అక్షిత ప్రతినిధి :** జిల్లాలో పెండింగ్ కేసుల పరిష్కారం కోసం ఈనెల 15న స్పెషల్ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని, ఈ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి వి.రజని సూచించారు. శనివారం వనపర్తిలో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ అధికారులు, డీఎస్పీతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో జూనియర్ సివిల్ జడ్జి కార్తీక్ రెడ్డి, డీఎస్పీ వెంకటేశ్వర్ రావు, పోలీస్ అధికారులు, కోర్టు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

## ఈ నెల 16న మట్టి పువ్వు పుస్తకావిష్కరణ

**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఈనెల 16న ఆదివారం సాయంత్రం ఖమ్మం లోని జిల్లా పరిషత్ మీటింగ్ హాలులో మట్టి పువ్వు పుస్తకావిష్కరణ సభ జరుగుతుందని ప్రజా సంస్కృతి ద్వైమాసిక సాహిత్య పత్రిక ఎడిటర్ ఎన్.అరుణ తెలియజేసారు.ప్రముఖ రచయిత కవి సీనియర్ పాత్రికేయులు ఎన్ తిర్మల్ రచనల్లో 14 వ పుస్తకం గా విశిష్ట రచన స్వీయ వచన సంపుటి మట్టిపువ్వు పుస్తకంగా రూపుదిద్దుకున్నదని తెలిపారు.164 పేజీల పుస్తకంలో 30 అంశాలతో కూడి సమకాలీన సామాజిక వాస్తవికతకు అంశాలకు అద్దం పట్టేది గా పుస్తకం ఉంటుందని ఆమె వెల్లడించారు.16 న జిల్లా పరిషత్ మీటింగ్ హాలులో జరిగే పుస్తకావిష్కరణ సభకు ప్రముఖ కథా రచయిత సయ్యద్ హనీఫ్ అద్యక్షత వహిస్తారని ప్రఖ్యాత సాహితీవెత్త ప్రొ.జయదీర్ తిరుమల రావు పుస్తకాన్ని ఆవిష్కరిస్తారని తెలిపారు. సభలో ముఖ్య అతిథులు గా తెలంగాణా సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరి గౌరీశంకర్ ప్రముఖ రచయిత జీవన్ ప్రముఖ కవి మువ్వా శ్రీనివాసరావు సిపిఐ యంయల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు సిపియం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు న్యూడెమోక్రసీ రాష్ట్ర నేత అవునూరి మధు ఆత్మీయ అతిథులుగా సాహితీ స్రవంతి ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షులు కపిల్ రాంకుమార్ వికాస వేదిక జిల్లా కార్యదర్శి లెనిన్ శ్రీనివాస్ ఆప్ జిల్లా అధ్యక్షుడు స్వర్ణ సుబ్బారావు ప్రముఖ రచయిత సిహెచ్ ఆంజనేయులు పుస్తక రచయిత ఎన్ తిర్మల్ తదితరులు ప్రసంగిస్తారని ఆమె తెలిపారు. పుస్తకావిష్కరణ కార్యక్రమం లో పలువురు రచయితలు కవులు కళాకారులు శ్రేయోబిలాషులు సాహిత్య అభిమానులు పాల్గొనిజయప్రదం చేయాలని కోరారు.

## ఖమ్మం 19వ డివిజన్ లో కుక్కల బెడద సమస్యను పరిష్కరించిన కార్పొరేటర్ చామకూరి



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం నగరం 19వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ చామకూరి వెంకటనారయణ కుక్కల బెడద ఎక్కువగా ఉందని తెలుసుకొని కుక్కలు పట్టుకునే వాళ్ళని పిలిపించి కార్పొరేటర్ దగ్గరుండి డివిజన్ లో పలుచోట్ల కుక్కలను పట్టించే సమస్య అన్నా వెంటనే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాషా నర్సిరెడ్డి భాస్కర్ బాల శివరాం శ్యామల రాజు వరికోటి భాస్కర్ విజయలక్ష్మి కన్నెబోయిన ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# అర్జీలు త్వరగా పరిష్కరించాలి

**కలెక్టర్ విజయేందిర బోయి**





**మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి :** ప్రజా వాణిలో ప్రజల నుండి స్వీకరించిన అర్జీలు త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసీ (కలెక్టరేట్) కార్యాలయంలో నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి పాల్గొన్నారు. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత దగ్గర చేయడం, సమస్యలను నేరుగా విని వెంటనే పరిష్కారం చూపించడం లక్ష్యంగా ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.ప్రజావాణికి వచ్చిన 73 మంది దరఖాస్తు దారులతో కలెక్టర్ మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుని దరఖాస్తు పరిష్కారం నిమిత్తం సంబంధిత అధికారులకు ఎండార్స్మెంట్ చేశారు దరఖాస్తులను పెండింగ్ లో నుంచకుండా తేరగా పరిష్కరించడం అన్ని శాఖల బాధ్యత అని ఆమె తెలిపారు. ప్రతి ఫిర్యాదును జాగ్రత్తగా నమోదు చేసి, పరిష్కారం వరకు అధికారులు పర్యవేక్షించాలని,

అవసరమైతే ఫీల్డ్ పరిశీలనలు కూడా చేయాలని సూచించారు.అనంతరం జిల్లా అధికారుల సమన్వయ సమావేశం లో కలెక్టర్ పలు అంశాలపై సూచనలు చేశారు.ఆయా శాఖల జిల్లా అధికారులు వారికి కేటాయించిన సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, కె.జి.బి.వి లను నెల మొదటి వారంలో తనిఖీ చేసి విద్యా ఐఅప్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. వానాకాలం పంట కొనుగోలుకు సంబంధించి ఐ కె.పి,పి. ఏ .సి ఎస్ ల ద్వారా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కనీస సౌకర్యాలను, కొనుగోలు కేంద్రాలలో కావలసిన సదుపాయాలు ఫ్లెక్సీ ఏర్పాటు చేసి ప్రారంభించాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంపై మండల ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేసి ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేసుకొనని లబ్ధిదారులను రద్దు చేసి వారి స్థానంలో స్థానిక శాసన సభ్యులతో ఇందిరమ్మ కమిటీ సభ్యులతో చర్చించి కొత్త గా ప్రతిపాదనలను పంపేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్,వివిధ శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు తప్పనిసరి

**ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఎఫ్ఎండి వ్యాక్సిన్ తప్పనిసరి**

**గిట్టలున్న పశువులకు ఎక్కువగా వ్యాపిస్తుంది**

**మూడు నెలలకు పైబడిన ప్రతి పశువుకు టీకా వేయాలి**

**మండల పశు వైద్యాధికారి బత్తుల రవి**



**నాగారం అక్షిత న్యూస్ :-** నాగారం మండల కేంద్రంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా సహాయ సంచాలకులు డాక్టర్ బి. వెంకన్న సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని 46 తెల్ల పశువులకు 66 నల్ల పశువులకు ఉచితంగా గాలికుంటు వ్యాధి టీకాలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారి బత్తుల రవి మాట్లాడుతూ ఈ టీకాలు వేయడం వల్ల పశువుల పాల ఉత్పత్తిపై ఎటువంటి ప్రతికూల ప్రభావం ఉండదని స్పష్టం చేశారు. పశువులకు వ్యాధి రాకుండా నిరోధక శక్తి పెంచేందుకు ఈ టీకాలు ప్రతి ఆరు నెలలకు ఒకసారి మూడు నెలలకు పైబడిన అన్ని పశువులకు వేయించాలని రైతులకు సూచించారు. గాలికుంటు వ్యాధి పిరకోన వీరిడే ఫ్యామిలీకి చెందిన ఓ,ఏ,సి, షాట్1, షాట్2, ఆసియా వైరస్ స్టైన్స్ ద్వారా వ్యాపిస్తుందని తెలిపారు. ఇది ముఖ్యంగా గిట్టలున్న జంతువులలో కనిపిస్తుందని, వ్యాధి సోకిన పశువు కలుషితం చేసిన మేత, నీరు, గాలి ద్వారా ఇతర పశువులకు వ్యాధి వ్యాపిస్తుందని తెలిపారు. ఈ వ్యాధి వల్ల పశువులకు జ్వరం, నోటిలో పుండ్లు, కుంటడం, మేత మేయకపోవడం, పాల ఉత్పత్తి తగ్గడం వంటి లక్షణాలు కనబడతాయని అన్నారు. వ్యాధి నిరోధానికి ఎఫ్ఎండి వ్యాక్సిన్లు ప్రతి ఆరు నెలలకు ఒకసారి వేయించుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జెవివో నాగరాజు, ఎల్ఎస్ఏ మురళి, గోపాలమిత్ర నల్లమాద లింగమల్లు, రైతులు వంగూరి అవిలయ్య, ఉప్పుల సంజీవ, చీమల వెంకన్న, పోతుగంటి వెంకటయ్య, కన్నెబోయిన సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్ పోరాటానికి నర్సంపేట వడ్డెర కుల సంఘం సంపూర్ణ మద్దతు

**బీసీ జేఏసీ చైర్మన్ ద్యాగల శ్రీనివాస్ ముదిరాజ్‌తో భేటీ**

**తెలంగాణ ఉద్యమం స్ఫూర్తితో 42% రిజర్వేషన్ల కోసం పోరాడాలి**

**ద్యాగల శ్రీనివాస్ పిలుపు**



**నర్సంపేట అక్షిత ప్రతినిధి :** బీసీ రిజర్వేషన్ల సాధన కోసం బీసీ జేఏసీ చేస్తున్న పోరాటానికి నర్సంపేట వడ్డెర కుల సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటించింది. సోమవారం వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో వడ్డెర కుల సంఘం నాయకులు బీసీ జేఏసీ చైర్మన్ ద్యాగల శ్రీనివాస్ ముదిరాజ్‌ను కలిశారు. వడ్డెర సంఘం నాయకులు మాట్లాడుతూ, బీసీ రిజర్వేషన్ల పోరాటంలో బీసీ జేఏసీ వెంటే తాము ఉంటామని, తమ పూర్తి సహకారం అందిస్తామని స్పష్టం చేశారు. బీసీల ఐక్యతకు తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ సందర్భంగా ద్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ, రాష్ట్రంలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను సాధించేందుకు జరుగుతున్న పోరాటానికి 'మేము సైతం' అంటూ వడ్డెర కులస్థులు ముందుకు రావడం చాలా సంతోషకరమని అన్నారు.

వరంగల్ జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ఈ పోరాటంలో ప్రతి బీసీ వర్గం భాగస్వామ్యం కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తెలంగాణ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు తెలంగాణ సాధనే ఏకైక ఎజెండాగా పోరాడి విజయం సాధించాం. అదే స్ఫూర్తితో బీసీలకు విద్య, ఉద్యోగం, రాజకీయ రిజర్వేషన్లు సాధించుకునే పోరాటంలో అన్ని కులాల వారు కలిసి రావాలి. బీసీలు ప్రతి ఒక్కరూ ఈ పోరాటంలో భాగస్వామ్యం కావాలి, అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షులు కడారి సురేష్ యాదవ్, బీసీ జేఏసీ కో-ఆర్డినేటర్ ఓర్సు సాంబయ్య, వడ్డెర సంఘం నియోజకవర్గ అధ్యక్షులు ఓర్సు రాజేందర్, నర్సంపేట పట్టణ కార్యదర్శి శీరంశెట్టి రాజేందర్, పెరక వడ్డెర కుల సంఘం సభ్యులు ఓర్సు కుమార్, గుర్రం నరేష్, ఓర్సు చిన్న కుమార్, ఓర్సు సతీష్ తదితరులు పాల్గొన్నారు.